ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 16.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ బడ్జెట్ ప్రత్యేక సమావేశాలు ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రియా ఛాన్సలర్ డాక్టర్ క్రిస్టియన్ స్టాకర్ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకార బలోపేతంపై ఈరోజు న్యూఢిల్లీలో చర్చలు జరపుతారు.

3. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్ 860 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయి ఎగుమతులను సాధించిందని కేంద్ర వాణిజ్య ,పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి బెంగళూరులో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించింది.

--------------------------

**PARLIAMENT SESSION**

పార్లమెంట్ బడ్జెట్ ప్రత్యేక సమావేశాలు ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ నెల 18 వరకు జరిగే ఈ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టానికి సంబంధించిన రాజ్యాంగ సవరణలతో పాటు మూడు కీలక సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టనుంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ చట్టాన్ని, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయిన తర్వాత 2029 ఎన్నికల నాటికి అమలు చేయడమే లక్ష్యంగా ఈ సవరణలను తీసుకువస్తున్నారు.

ఈ సవరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి అన్ని పార్టీలు ఒకేతాటిపైకి రావాలని కోరుతూ ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ ఇటీవల అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు లేఖ రాశారు. ఈ బిల్లు అన్ని రాష్ట్రాలు, సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు హామీ ఇచ్చారు.

**S/B KIREN RIJIJU**

ఈ నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్, ఎల్జేపీ(ఆర్) తదితర పార్టీలు సభలో తప్పనిసరిగా హాజరు కావాలని తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి.

అయితే, మహిళా రిజర్వేషన్లకు విపక్షాల ఇండి కూటమి మద్దతు ఇస్తున్నప్పటికీ, ప్రభుత్వం బిల్లును తీసుకువస్తున్న తీరు పట్ల రాజ్యసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ ఉద్దేశాలతో కూడుకున్నదని విమర్శించారు.

**S/B MALLIKARJUN KHARGE**

సవరణల్లోని డీలిమిటేషన్ నిబంధనలను అన్ని ప్రతిపక్ష పార్టీలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని, ఉభయ సభల్లో జరిగే చర్చలో దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ స్పష్టం చేశారు.

**NSD**

-----------------------------

**PM - AUSTRIAN CHANCELLOR**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రియా ఛాన్సలర్ డాక్టర్ క్రిస్టియన్ స్టాకర్ ఈరోజు న్యూఢిల్లీలో వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకార బలోపేతంపై చర్చలు జరపుతారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలతో పాటు, బహుపాక్షిక వేదికలలో సహకారంపై కూడా వారు అభిప్రాయాలను పంచుకుంటారు. ప్రధానమంత్రి మోదీతో జరిపే ఈ చర్చలు వివిధ రంగాలలో సహకారానికి కొత్త మార్గాలను అన్వేషిస్తాయని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

ఛాన్సలర్ స్టాకర్‌తో పాటు ఆర్థిక, ఇంధన, పర్యాటక శాఖల ఫెడరల్ మంత్రి డాక్టర్ వోల్ఫ్‌గ్యాంగ్ హట్‌మాన్స్ డోర్ఫర్, ఉన్నతాధికారుల ప్రతినిధి బృందం వచ్చింది. ఛాన్సలర్ స్టాకర్ భారత్ లో పర్యటించడం ఇదే మొదటిసారి. అలాగే ఆసియాలో ఆయన జరుపుతున్న తొలి అధికారిక పర్యటన కూడా ఇదే.

భారత్, ఆస్ట్రియా దేశాలు ఉమ్మడి ప్రజాస్వామ్య విలువల ప్రాతిపదికన స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయి. జూలై 2024లో ప్రధానమంత్రి మోదీ ఆస్ట్రియా పర్యటన రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరిచింది.

**NSD**

------------------------------

## GOYAL - RECORD EXPORT

2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్ 860 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయి ఎగుమతులను సాధించిందని కేంద్ర వాణిజ్య ,పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు ఉన్న ఈ మైలురాయిని సాధించడం దేశ దృఢత్వాన్ని, అలాగే ప్రపంచ వాణిజ్య రంగంలో విస్తరిస్తున్న మన సత్తాను తెలియజేస్తుందని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కుదుర్చుకున్న తొమ్మిది వాణిజ్య ఒప్పందాలు ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తున్నాయని, మంత్రి చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పెంచేందుకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఈ వృద్ధికి మరింత ఊతమిస్తుందని, వికసిత్ భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

మరోవైపు, అసోచామ్ ప్రెసిడెంట్ నిర్మల్ మిండా ఈ విజయాన్ని ప్రశంసించారు. తీవ్రమైన ప్రపంచ ప్రతికూల పరిస్థితుల మధ్య భారత్ స్థిరత్వానికి నిదర్శనం అని కొనియాడారు. పటిష్టమైన ప్రభుత్వ విధానాలు, పరిశ్రమల కృషితోనే ఈ మైలురాయి సాధ్యమైందని, ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఎగుమతులు ఒక ట్రిలియన్ యూఎస్ డాలర్లను అధిగమిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------------

**Houselisting and Housing Census**

దేశవ్యాప్తంగా ఈరోజు నుంచి తొలి దశ జనగణన 2027 ఇళ్ల జాబితా - గృహ గణన క్షేత్రస్థాయి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ ప్రక్రియ ఈరోజు నుండి అండమాన్ నికోబార్ దీవులు, గోవా, కర్ణాటక, లక్షద్వీప్, మిజోరం, ఒడిశా, సిక్కిం రాష్ట్రాలతో పాటు ఢిల్లీ కంటోన్మెంట్ బోర్డ్ ప్రాంతాలలో ప్రారంభమవుతుందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

-----------------------------

**EVE TN-CAMPAIGNING**

ప్రధానమంత్రి , నరేంద్ర మోదీ నిన్న  సాయంత్రం తమిళనాడులో నాగర్‌కోయిల్‌లో భారీ రోడ్‌షో నిర్వహించారు. నాగర్‌కోయిల్‌లోని వడచేరి వద్ద ఉన్న ఎంజీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, బీజేపీ అభ్యర్థుల తరపున ఓట్లు అభ్యర్థించారు. రోడ్డుకు ఇరువైపులా వేలాదిగా తరలివచ్చిన ప్రజలు ప్రధానమంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ రోడ్‌షోలో ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి, రాష్ట్ర బీజేపీ నేతలు నైనార్ నాగేంద్రన్, కె. అన్నామలై, పొన్ రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు

మరోవైపు, డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ధర్మపురిలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ఆ పార్టీ యువజన విభాగం నేత, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ వాసుదేవనల్లూర్‌లో ప్రచారం చేశారు. టీవీకే వ్యవస్థాపకుడు, నటుడు విజయ్ చెన్నై నగరంలో పర్యటించారు; ఈ సందర్భంగా రోడ్లపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రధాన పార్టీల అగ్రనేతల పర్యటనలతో తమిళనాడులో ఎన్నికల వాతావరణం పతాక స్థాయికి చేరింది.

**NSD**

-----------------------------

**REV KOLKATA-AMIT SHAH**

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బీజేపీ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా డార్జిలింగ్‌లో నిన్న బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు, అలాగే జల్పాయ్ గురి, కూచ్ బెహార్ జిల్లాల్లో మూడు బహిరంగ ర్యాలీలలో పాల్గొన్నారు. డార్జిలింగ్ కొండల్లోని గూర్ఖా సమస్యను రాజ్యాంగ పరిధిలోనే పరిష్కరిస్తామని, పోలీసు దళాల్లో 'నారాయణి బెటాలియన్'ను ఏర్పాటు చేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ టీ తోటల కార్మికులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన అమిత్ షా, వారికి భూమి హక్కులు కల్పిస్తామని చెప్పారు. రాజ్‌బన్షీ భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చుతామని తెలిపారు.

మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో ప్రజల ఓటు హక్కును బీజేపీ హరిస్తోందని ఆరోపించారు. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఉత్తర బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్ జిల్లా ఇస్లాంపూర్ పట్టణంలో బహిరంగ ర్యాలీలో ప్రసంగించారు. టీఎంసీని వేధించేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తోందని మమతా బెనర్జీ విమర్శించారు. టీ తోటల కార్మికుల సమస్యపై స్పందిస్తూ.. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వారికి భూమి హక్కులు ఇచ్చిందని, ఇంకా రాని వారికి ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పారు.

**NSD**

-----------------------------

**INDIA-US TRDAE DEAL**

అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా వాషింగ్టన్‌లో ఆ దేశ వాణిజ్య ప్రతినిధి జామీసన్ గ్రీర్ , మాజీ జాతీయ భద్రతా సలహాదారు రాబర్ట్ ఓ'బ్రియన్‌లతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చలు నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత అధికారుల బృందం త్వరలో అమెరికాలో పర్యటించి ఈ ఒప్పందంపై మరిన్ని చర్చలు జరపనుంది.

ఫిబ్రవరిలో భారత్-అమెరికా తొలి దశ వాణిజ్య ఒప్పంద ముసాయిదాను ఖరారు చేశాయి. భారత్‌పై సుంకాలను అమెరికా 18శాతం  కి తగ్గించడానికి అంగీకరించింది. అయితే, ఫిబ్రవరి 20న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల విధానాలను రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు

ప్రకటించడంతో పరిస్థితులు మారాయి. మార్చిలో ఈ ఒప్పందంపై సంతకాలు చేయాలని భావించినప్పటికీ, అమెరికాలో కొత్త సుంకాల విధానం అమల్లోకి వచ్చిన తర్వాతే దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**NSD**

**-----------------------------**

**UP ACCIDENT**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో నిన్న రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, రైల్వే బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. కర్చన ప్రాంతంలోని పచ్‌డియోరా హాల్ట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులందరూ కాలకృత్యాలు తీర్చుకునేందుకు రైలు దిగిన సమయంలో ఎదురుగా వచ్చిన రైలు ఐదుగురిని ఢీకొట్టడంతో వారంతా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**NSD**

**-----------------------------**

**EVE IMD-WEATHER**

రాగల రెండు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక , తెలంగాణ రాష్ట్రాలలో వడగాలుల పరిస్థితులు నెలకొంటాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రేపటి వరకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, గుజరాత్, కేరళ, మాహే, కొంకణ్, గోవా, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకల్ ప్రాంతాలలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని ఐఎమ్‌డి అంచనా వేసింది. రాబోయే మూడు రోజుల పాటు జమ్మూ కాశ్మీర్, లడఖ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, కర్ణాటక, సిక్కిం ,ఈశాన్య రాష్ట్రాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ సంస్థ అంచనా వేసింది.

**NSD**

**-----------------------------**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 146 పరుగులకు ఆలౌట్ అయింది. లక్నో జట్టులో మిచెల్ మార్ష్ 40 పరుగులు చేశారు. బెంగళూరు పేసర్ రసిక్ సలామ్ దార్ నాలుగు వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్ కుమార్ మూడు వికెట్లు తీశారు.

అనంతరం బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 15.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లీ 49 పరుగులు చేశారు. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ మూడు వికెట్లు, అవేష్ ఖాన్ రెండు వికెట్లు తీశారు.

కాగా ఈరోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ తో తలపడనుంది.

**NSD**

**----------------------------**

**SHUKLA MP-I**
**16.04.2026**
**PARLIAMENT SESSION**

A three-day special sitting of extended Budget session of Parliament will begin today. It will continue till 18th of this month and will primarily focus on Constitutional Amendments to the Nari Shakti Vandan Adhiniyam. The government will introduce three amendment bills to pave the way for the operationalisation of the Nari Shakti Vandan Adhiniyam, which was passed in 2023 proposing 33 percent reservation for women in the Lok Sabha and State Assemblies. These three Bills are - the Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, the Union Territories Laws (Amendment) Bill, 2026 and the Delimitation Bill, 2026. The Constitution (Amendment) Bill seeks to further amend the Constitution of India, while the Union Territories Laws (Amendment) Bill proposes to amend the Government of Union Territories Act, 1963, the Government of National Capital Territory of Delhi Act, 1991 and the Jammu and Kashmir Reorganisation Act, 2019. The Delimitation Bill provides for the readjustment of the allocation of seats in the Lok Sabha to the States and

Union Territories, the total number of seats in the Legislative Assembly of each State and Union Territories and the division of each State and each Union territory having a Legislative Assembly into territorial constituencies for elections to the Lok Sabha and Legislative Assemblies of the States and Union territories. More from our correspondent:

**(VC ENG SUPARNA) ALREADY IN DUBBING**

***The special sitting has been convened to amend the Constitution so that the women's reservation Act can be implemented in the 2029 Lok Sabha elections after carrying out the delimitation exercise. Few days ago, Prime Minister Narendra Modi had also written to the floor leaders of the Lok Sabha and Rajya Sabha urging all the parties to come together in one voice to pass amendments in this regard. Mr. Modi emphasised that it is imperative that the 2029 Lok Sabha elections and Assembly elections are conducted with women's reservation in place. Parliamentary Affairs Minister Kiren Rijiju has also assured that Women Reservation Bill is balanced and takes care of the aspirations of every state, community and region.***

**(S/B KIREN RIJIJU)**

***Several political parties including BJP, JD(U), LJP(R) and Congress have issued three line whip to all its MPs of both the Houses to remain present during the proceedings of the House and support their party stand. With Anand Kumar, Suparna Saikia, Akashvani News, Delhi.***

Meanwhile, Congress President and Leader of Opposition in Rajya Sabha, Mallikarjun Kharge said opposition parties are in favour of the Women's Reservation Bill but expressed apprehensions about the way in which the Bill is being brought. Briefing media in New Delhi after INDIA bloc meeting, Mr Kharge claimed that the Bill is politically motivated.

**(S/B MALLIKARJUN KHARGE)**

Congress leader Jairam Ramesh said all opposition parties are completely against the provisions of delimitation. He said they will participate in the debate in Lok Sabha and Rajya Sabha and oppose it.

**CB/Anand/Suparna/0350**

**SHUKLA MP-I 16.04.2026**

**GOYAL - RECORD EXPORT**

Union Commerce and Industry Minister Piyush Goyal has said that India has achieved record exports of 860 billion US dollar in financial year 2025-26. In a social media post, Mr Goyal said that the milestone, achieved despite global headwinds, reflects the country's resilience and its growing strength in expanding its global trading footprint. The Minister said that the nine trade agreements concluded under the leadership of Prime Minister Narendra Modi are further accelerating this momentum, opening new markets and unlocking greater opportunities across sectors. He added, the Government's efforts to boost ease of doing business and create a business and investor-friendly environment will continue to power this growth, strengthening the country's journey towards a Viksit Bharat.

Meanwhile, ASSOCHAM President Nirmal Minda has hailed the achievement and said that it reflects the country's strong resilience amid severe global headwinds. Mr Minda said the robust performance, led by services exports and supported by key sectors such as engineering and electronics, support India's growing global competitiveness. He said, the milestone highlights effective policy support and industry efforts, reinforcing confidence in the country's export growth trajectory and its expanding presence across diversified global markets. He expressed hope that India's exports will surpass one trillion US dollar in the current financial year 2026-27, driven by India's increasing competitiveness in global markets.

CB/**ANAND/RISHU/0425**

**SJ::LAXMI EP-I 15.04.2026**

**REV EVE TN-CAMPAIGNING**

In poll bound Tamilnadu, Prime Minister and Senior leader of the BJP Narendra Modi today had a roadshow in the evening at Nagercoil. He garnered votes for the BJP candidates in the fray after paying floral tributes to the MGR statue at Vadachery Nagercoil. Thousands of people gathered on the sides of the road and welcomed him . AIADMK general Secretary Edappadi Palanisamy, State BJP leaders Nainar Nagendran, K.Annamalai, Pon Radhakrishnan joined along with the Prime Minister. DMK Chief and

Chief Minister M.K Stalin campaigned at Dharmapuri ,youth wing leader of the Party and Deputy Chief Minister Udhayanidhi campaigned at Vasudevanallur . TVK founder Actor Vijay also campaigned at Chennai City when traffic snarled in the roads. NTK founder Actor Seeman is campaigning at Thiruthuripoondi for his party.

**<>Joy/Chennai/MAIL/2012 HRS**

**SJ EP-I**

**15.04.2026**

**EVE IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heat wave conditions over Chhattisgarh, East Madhya Pradesh, Maharashtra, North Interior Karnataka and Telangana for the next two days. IMD has forecast hot and humid weather over Andhra Pradesh, Coastal Karnataka, Gangetic West Bengal, Gujarat, Kerala, Mahe, Konkan, Goa, Odisha, Tamil Nadu Puducherry and Karaikal till the 17$^{th}$ of this month.The weather agency has predicted thunderstorms and lightning over Jammu and Kashmir, Ladakh, Sub Himalayan West Bengal, Odisha, Karnataka, Sikkim and the Northeastern states for the next three days.

Meanwhile, Northwest India will experience gradual rise in maximum temperatures by three to four degree Celsius during the next three days.

**<><>RISHU/ROHAN/2014**

**SHUKLA MP-II**

**16.04.2026**

**INDIA-US TRDAE DEAL**

Indian Ambassador to the US Vinay Mohan Kwatra met US Trade Representative Jamieson Greer and former National Security Adviser Robert O’Brien in Washington. The meeting held last as India and the US are negotiating the finer elements of a bilateral trade agreement. A delegation of Indian officials is expected to visit the US to hold discussions on the agreement. Mr Kwatra in a post on X said that he was honored to host Ambassadors Jamieson Greer and Robert O’Brien at India House. In February, India and the US announced finalisation of a framework for the

first phase of the bilateral trade agreement. According to that framework, the US had agreed to reduce tariffs on India to 18 per cent. Mr Kwatra said that they had productive conversation on a range of bilateral cooperation opportunities and important developments across the world.

Bilateral trade was part of the discussion during the recent visit of Foreign Secretary Vikram Misri to Washington last week.

On February 20, the US Supreme Court ruled that President Donald Trump's tariffs policies imposed under the International Emergency Economic Powers Act were unconstitutional.

India and the US were initially planning to sign the trade deal in March, but changes in the tariff landscape following the US Supreme Court ruling have altered the situation. Official sources have earlier stated that the agreement will be signed once the new global tariff architecture of America is in place.

**MK/PTI/0533**

**SHUKLA MP-II 16.04.2026**
**IPL**

In IPL cricket, Royal Challengers Bengaluru defeated Lucknow Super Giants by five wickets at the M. Chinnaswamy Stadium in Bengaluru last night. Put into bat first, Lucknow Super Giants were bowled out for their lowest total of the season, 146, with Mitchell Marsh's 40 being the highest score. Bengaluru pacer Rasikh Salam Dar claimed a four-wicket haul, while Bhuvneshwar Kumar took three wickets.

In reply, Royal Challengers Bengaluru overhauled the target for the loss of five wickets in 15.1 overs, with opener Virat Kohli scoring 49 runs. Lucknow's Prince Yadav picked up three wickets, while Avesh Khan took two wickets.

Bengaluru's Josh Hazlewood was named player of the match.

Today, Mumbai Indians will take on Punjab Kings at the Wankhede Stadium, Mumbai at 7:30 PM.

CB/BAIG/NET/0440

**SHUKLA MP-I 16.04.2026**
**PM - AUSTRIAN CHANCELLOR**

Prime Minister Narendra Modi and Austrian Chancellor Dr. Christian Stocker will hold discussions in New Delhi today on strengthening bilateral cooperation across a wide range of areas. They will also exchange views on regional and global issues of mutual interest, including cooperation in multilateral fora. In a social media post, External Affairs Minister Dr S Jaishankar expressed confidence that his discussions with Prime Minister Modi will open new avenues for greater cooperation across various domains.

Our correspondent reports that Chancellor Stocker is being accompanied by a high-level delegation comprising Federal Minister of Economy, Energy and Tourism Dr. Wolfgang Hattmannsdorfer, senior officials and business leaders. This is the first visit of Chancellor Stocker to India. This is also his first official visit to Asia.

India and Austria share warm, friendly and multi-faceted ties, rooted in shared democratic values. The successful visit of Prime Minister Modi to Austria in July 2024 substantially elevated the contemporary relations between the two countries. The visit of Chancellor Stocker also reflects the shared commitment of both countries to further deepen and expand partnership in new areas of mutual interest.

**CB/Suparna/0417**

**SJ::LAXMI EP-I 15.04.2026**

**REV KOLKATA-AMIT SHAH**

As the election is coming nearer in West Bengal campaigning is getting more intense. The main contending parties Bharatiya Janata party and Trinamool Congress is attacking each other with scating political jibes.

Today, BJP leader and Union Home Minister Amit Shah addressed a public meeting virtually in Darjeeling and joined three public rallies in Jalpaiguri and Coochbehar districts. He said the Gorkha issue in the Darjeeling hills will be solved within constitutional framework and a Narayani battalion would be formed in the police forces. Amit Shah accused the ruling Trinamool Congress for neglecting the tea garden workers and said land rights would be provided to them. He said Rajbanshi language would be included in the 8th Schedule. Amit Shah said development work and connectivity would be boosted in the north Bengal. AIIMS, cancer hospital, IIT, IIM, Sports University, Tribal University would come up in the districts of north Bengal and a tourism would be developed in Darjeeling and other districts.

Trinamool Congress chief West Bengal Chief Minister Mamata Banerjee referred to the SIR in West Bengal and accused BJP of curtailing the voting rights of the people in the state. Mamata Banerjee today addressed a public rally at Islampur town of north Dinajpur district of the north Bengal in support of party candidates. She alleged that BJP is using money to lure voters. Mamata Banerjee alleged that BJP used central agencies to harass TMC. On the issue of tea garden workers she said the present state government has given land rights to the them and those who have not been given would be provided after the election. She said welfare schemes had been introduced for the tea garden workers, farmers, women, youths of the state.

**<>KALYAN LAHA/KOLKATA/MAIL/2008 HRS**

**Houselisting and Housing Census**

The Ministry of Home Affairs has announced that field operations for the Houselisting and Housing Census, the first phase of Census 2027, will commence across multiple States and Union Territories today. In a statement, the Ministry said the exercise will begin in Andaman and Nicobar Islands, Goa, Karnataka, Lakshadweep, Mizoram, Odisha and Sikkim, along with NDMC and Delhi Cantonment Board areas in the national capital today.

**<><><>**

**Uttar Pradesh Accident**

In Uttar Pradesh, 5 people died after being hit by a train in Prayagraj around 8 pm yesterday. Upon receiving information, police and railway teams reached the spot and took possession of the bodies, sending them for post-mortem. According to the police, efforts are being made to identify the deceased. The accident occurred at Pachdeora Halt in the Karchhana area.

Accident took place when all the passengers got down to relieve themselves. At that moment, train coming from the other side, hit five people, killing all of them.